05.01.2001

డిసిఎమ్. 300/08.04.21/2000-2001

జనవరి 5, 2001

అన్ని వాణిజ్య, సహకార బ్యాంకుల ఛైర్మన్‌లకు

మహాశయా,

**రూ. 500/- డినామినేషన్ నోట్ల నిరాకరణ**

1. కొన్ని బ్యాంకు శాఖలు, రూ. 500/- డినామినేషన్ నోట్లను నిరాకరించడంగానీ లేదా వాటి నెంబర్‌లు మొదలైనవాటిని లిస్ట్ చేసిన తరవాత ఆ విధంగా చేయడంగానీ చేస్తున్నారని మా దృష్టికి వచ్చింది.

2. అందువల్ల జూన్ 18, 1995నాటి మా లేఖ డిసిఎమ్. సం. 927/08. 06.01/97-98 చూడమని కోరుతున్నాం. ఎప్పటికప్పుడు రిజర్వు బ్యాంకు జారీచేసిన రూ. 500/- డినామినేషన్ నోట్లన్నీ చట్టబద్ధమేననీ అందువల్ల వాటిని అన్ని లావాదేవీలకూ స్వేచ్ఛగా అంగీకరించడం కొనసాగించాలనీ మళ్లీ ఒకసారి స్పష్టంచేయడమైంది.

3. సవరించిన వర్ణపథకంలో 500/- రూపాయల నోటు జారీకి సంబంధించి ఇటీవలి గతంలో ఆర్‌బిఐ జారీ చేసిన ప్రకటనను గమనించమని మిమ్మల్ని కోరడమైంది. అందులో, (వాటర్ మార్క్ విండోలో అశోకస్తంభంతో ఉన్న) పాతడిజైన్ ఆకుపచ్చ 500/- రూపాయనోట్లను కొత్త డిజైన్ 500/- రూపాయలనోట్లకు మార్చుకోమని ప్రజలను కోరడమైంది. ఇది తమ పాతడిజైన్ 500/- రూపాయల నోట్లను మార్చుకోడానికి ప్రజలకిచ్చిన ఒక అవకాశం మాత్రమే అని స్పష్టం చేయడమైంది. ఈ నోట్లను నిరాకరించడానికి కారణంగా బ్యాంకులు దీన్ని చూపకూడదని మేము నొక్కి చెబుతున్నాం

4. అందువల్ల రూ. 500/- నోట్లన్నిటినీ స్వేచ్ఛగా అంగీకరించమనీ ప్రజల మనస్సుల్లో నివారించదగిన ఆందోళనను సృష్టించడం మానుకోమనీ మీ శాఖలన్నిటికీ వెంటనే మీరు ఆదేశించవచ్చు.

5. ఈ లేఖ ముట్టినట్లు తెలియజేయాలి.

మీ విశ్వాసనీయుడు

(సి. కృష్ణన్)

చీఫ్ జనరల్ మేనేజర్